క్లుప్తంగా

30లోగా ఇంటర్ ప్రైవేట్ విద్యార్థులు ఫీజు చెల్లించాలి

మార్కాపురం టౌన్: ఇంటర్మీడియెట్ ఫెయిలైన విద్యార్థులు ఈనెల 30 తేదీలోగా ఫీజు చెల్లించాలని స్థానిక సాధనా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఫెయిలైన విద్యార్థులు 30వ తేదీలోగా ఫీజు చెల్లిస్తేనే 2024 మార్చిలో పబ్లిక్ పరీక్షలకు అర్హులవుతారని స్పష్టం చేశారు. సాధారణంగా ఇప్పటి వరకు రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేట్ విద్యార్థులకు కలిపి ఒకే తేదీని నిర్ణయించేవారని, ఈ ఏడాది నుంచి విడివిడిగా ఫీజు చెల్లించాలని ఆదేశాలు వచ్చాయని, విద్యార్థులు గమనించాలని సూచించారు.

నేడు మార్కాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు కొండేపల్లి రోడ్డు, కంభం రోడ్డు, ఎల్‌ఐసీ ఆఫీసు, గవర్నమెంటు హాస్పిటళ్లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ డీఈ షియా నాయక్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

వర్షానికి పొంగిన వాగులు

గిద్దలూరు రూరల్: నల్లమల అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మండలంలోని పలు వాగులు ఉప్పొంగాయి. నల్లమల నుంచి వచ్చే వర్షపు నీటి కారణంగా దిగువమెట్ట సమీపంలో గల ఎగుబీమలింగేశ్వర స్వామి ఆలయం వద్ద గల సగిలేరు వాగు, ఎనమలేరు, ఉప్పువాగులకు వర్షపు నీరుతో జలకలగా మారింది. కొండపేట ఆంజనేయస్వామి ఆలయం వెనుకాల ఉన్న సగిలేరువాగు పారడంతో అవతలి వైపు ఉన్న జగనన్న కాలనిలోకి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాగులు పారుతుండటంతో స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు.

బేస్తవారిపేటలో వర్షం


చప్టాపై నుంచి ప్రవహిస్తున్న ఉప్పువాగు

బేస్తవారిపేట: మండలంలో ఆదివారం తెల్లవారు జామున 4 గంటల నుంచి ఓ మోస్తారు వర్షం కురిసింది. మిరప, పత్తి, ఆముదం, మొక్కజొన్న పంటలు వర్షం లేకపోవడంతో ఎండు ముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో వర్షం పడటంతో పైర్లకు జీవం వచ్చింది. రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉప్పువాగుకు వర్షం నీరు చేరడంతో చిన్నకంభం-బేస్తవారిపేట రోడ్డు మధ్యలో నిర్మించిన చప్టాపై నుంచి నీరు ప్రవహిస్తోంది.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

పొదిలి రూరల్:

పొదిలి మండలం ఉప్పలపాడు పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే సాగుతోందని వైద్యాధికారి సుగుణకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 15 నుంచి 3,634 కుటుంబాల్లో 18,439 మందిని పరీక్షించినట్లు తెలిపారు. టీబీ, కుష్టు వ్యాధి కేసులు లేవని చెప్పారు.

మార్కాపురం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈనెల 15 నుంచి గ్రామాల్లో ఏఎన్ఎం, ఆశా వర్కర్, మిడ్ హెల్త్ ప్రొవైడర్(ఎమ్‌హెచ్‌పీ)లు కలిసి సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు, క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. ఎవరికైనా బీపీ, సుగర్, కిడ్నీ, లివర్, హార్ట్ తదితర జబ్బులుంటే ఆ వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. వచ్చే నెల1 నుంచి ప్రతి సచివాలయ పరిధిలో నలుగురు డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గుర్తించిన రోగులకు ఉచిత వైద్య చికిత్సలు మందులు అందించనున్నారు. ఇందులో ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, సంబంధిత పీహెచ్‌సీ డాక్టర్‌తోపాటు మరో డాక్టర్ కూడా ఈ టీములో ఉంటారు. శిబిరం ఎప్పుడు నిర్వహించేది వలంటీర్ ఇంటింటికీ వెళ్లి తెలుపుతారు. తీవ్రమైన జబ్బులున్న వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ పరిధిలోని వైద్యశాలలకు పంపించి చికిత్స అందిస్తామని మార్కాపురం డివిజన్ డీవైఎంహెచ్‌ఓ డాక్టర్ కె.రాహుల్ తెలిపారు. ప్రస్తుతం ఇంటింటి సర్వే పకడ్బందీగా సాగుతోందని ఆయన వెల్లడించారు. మార్కాపురం రూరల్‌లోని గజ్జలకొండ, తిప్పాయపాలెం, మార్కాపురం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీ, సంజీవరెడ్డి నగర్, అరవిందఘోష్ వీధిలోని పీహెచ్‌సీల పరిధిలో సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


ఉప్పలపాడులో మహిళకు బీపీని చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించాలని అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి మహబూబ్ షరీఫ్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోటగడ్డ వీధి, కొంగలవీడురోడ్డు, ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతు వలంటీర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రతి ఇంటా తిరుగుతుతూ వారి ఆరోగ్య వివరాలను సేకరించి అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ విధంగా ఇంటి వద్దకు వైద్యం ఏ ప్రభుత్వం నిర్వహించలేదని గుర్తు చేశారు. అక్టోబర్ 7న అర్బన్ పీహెచ్‌సీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య సూపర్‌వైజర్లు సుధారాణి, రాజేశ్వరి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


వేములపేట గ్రామంలో ఆరోగ్య సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది


ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న డాక్టర్ షరీఫ్

కేపీ కొండారెడ్డిని పరామర్శించిన మాగుంట


కేపీ కొండారెడ్డిని పరామర్శిస్తున్న రాఘవరెడ్డి

మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తండ్రి వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఆదివారం మార్కాపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చి పరామర్శించారు. మార్కపురం పర్యటనకు వచ్చిన రాఘవరెడ్డి ముందుగా ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి కొండారెడ్డి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఇరు కుటుంబాల మధ్య మూడున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రాఘవరెడ్డిని ఎమ్మెల్యే కేపీ ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎం.మల్లికార్జునరావు, కరీం బాషా తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డిని సత్కరించిన ఉడుముల

పొదిలి: పొదిలి పర్యటనకు వచ్చిన మాగుంట రాఘవరెడ్డికి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కాలేజీ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలను పేరుపేరునా ఆత్మీయంగా పలకరించిన రాఘవరెడ్డి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొనకనకమిట్ల ఎంపీపీ ఎం.మురళి, సొసైటీ అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వరరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ నూర్జహాన్, శ్రీనిర్మమహేశ్వర దేవస్థానం చైర్మన్ యక్కల శేషగిరిరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్ ఎస్.పెద్ద వెంకటరెడ్డి, ముల్లా జాకీర్, ముల్లా హసన్‌వలి, డి.నారాయణరెడ్డి, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు ఫిరోజ్, యస్దాని తదితరులు పాల్గొన్నారు.


రాఘవరెడ్డిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

‘మానవత’ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులు

పొదిలి: మానవత స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. తొలి సమావేశాన్ని ఆదివారం స్థానిక వెలిశెట్టి వెంకటేశ్వర్లు(శ్రావణి) అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. నాలుగు విభాగాల కమిటీలను సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

డైరెక్టర్స్ బోర్డు

ముప్వల పార్థసారథి(చైర్మన్), షేక్.నూర్జహాన్(వైస్ చైర్‌పర్సన్), కె.యల్లమందారెడ్డి(కన్వీనర్)

డైరెక్టర్స్ విభాగం

గునుపూడి చెంచు సుబ్బారావు, కాటూరి వెంకట నారాయణబాబు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, యక్కలి శేషగిరిరావు, యర్రం వెంకటరెడ్డి, వరికుంట్ల అనిల్

కార్యనిర్వాహక కమిటీ

కల్లం వెంకట సుబ్బారెడ్డి(అధ్యక్షుడు), బండి అశోక్(ఉపాధ్యక్షుడు), తానికొండ వెంకటరావు(కార్యదర్శి), భూమా సుమంత్(జాయింట్ సెక్రటరీ), సోమిశెట్టి చిరంజీవి(ట్రెజరర్), బీవీ రెడ్డి(ఎడ్యుకేటర్), గూడూరి వినోద్(హెల్త్), మేడా నరసింహారావు(ఎమర్జెన్సీ)

అడ్వయిజర్స్ బోర్డు

వాకా వెంకటరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, సామంతపూడి నాగేశ్వరరావు, మాకినేని రమణయ్య, స్వర్ణగీత, గొలమారి చెన్నారెడ్డి, ధర్నాసి రామారావు, షేక్.యస్దాన్, షేక్.బాజీ కరీముల్లా.

మంత్రి సురేష్ నిధులతో అభివృద్ధి పనులు


పెద్దబొమ్మలాపురం తూర్పుపల్లెలో బోరు వేస్తున్న దృశ్యం

- చిన్నదోర్నాలలో పారిశుద్ధ్య పనులు
- బొమ్మలాపురం తూర్పుపల్లెలో నీటి బోరు ఏర్పాటు

పెద్దదోర్నాల: గ్రామంలో డ్రైనేజీ సమస్యలున్నాయని, పెద్దబొమ్మలాపురం తూర్పు పల్లెలో నీటి ఎద్దడి ఉందంటూ స్థానిక నేతలు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పందించారు. తన సొంత నిధులను కేటాయించి చిన్నదోర్నాలలో వారం రోజుల పాటు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించడంతో ఆదివారం నుంచి ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సీహెచ్ వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ జంకె సుబ్బారెడ్డి, సీహెచ్, సుబ్బారెడ్డి, గుండారెడ్డి రామిరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సునీత గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి గ్రామంలోని మురికి కాలువల్లో పూడికను తీసే పనులను చేపట్టారు. అలాగే తూర్పుపల్లెలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో మంచినీటి బోరును వేయించారు.


గ్రామంలోని కాలువల్లో పూడికలను తొలగిస్తున్న సిబ్బంది

భక్తి శ్రద్ధలతో గణేశుడికి పూజలు

మార్కాపురం: గణేష్ నవరాత్రి ఉత్సవాలు మార్కాపురం పట్టణంలో భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయి. స్థానిక వడ్డే బజారు, జవహర్‌నగర్ కాలనీ, తేరు బజారు, తూర్పు వీధి, తర్లుపాడు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద సందడి నెలకొంది. శనివారం రాత్రి పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం పలు విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. జవహర్‌నగర్ కాలనీలోని ధరణి అపార్టుమెంటులో ఏర్పాటు చేసిన విగ్రహానికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

పొదిలి: స్థానిక విశ్వనాథపురం కాలేజీ రోడ్డులో గొలమారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలించారు. పూజలు, అన్నదానం అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గణనాథుడిని ఊరేగించారు. స్వామివారి లడ్డును టి.వెంకటేశ్వర్లు అనే భక్తుడు రూ.12,116కు వేలంలో దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు జి.చెన్నారెడ్డి, కంకణాల రమేష్, మీగడ ఈశ్వరరెడ్డి, మారుతి, అనంత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాధవరంలో పూజల అనంతరం మద్దిశెట్టి రవీంద్రను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


మారెళ్లలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎంపీపీ సునీతా, బ్రహ్మారెడ్డి దంపతులు

కోలాహలంగా వినాయక నిమజ్జనాలు

దొనకొండ: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను ఆదివారం కోలాహలంగా నిమజ్జనం చేశారు. 7 రోజుల పాటు వినాయక విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండలంలోని అరవల్లిపాడు, ఇండ్లచెరువు, కొచ్చెర్లకోట, దొనకొండలో వినాయకుని విగ్రహాలను ఊరేగించి యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. బాణసంచా కాల్చి గులాములు చల్లుకుంటూ డీజేలతో సందడి చేశారు. జై గణేశా..జైజై గణేశా అంటూ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

ముండ్లమూరులో...

ముండ్లమూరు: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మారెళ్ల, ముండ్లమూరు, పులిపాడు, తమ్మలూరు, ఉల్లగల్లు గ్రామాల్లో భక్తులు కోలాహలంగా గులాములు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ నిమజ్జన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మారెళ్లలో ఎంపీపీ దంపతులు సుంకర సునీతా, బ్రహ్మారెడ్డి వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.

తాళ్లూరు మండలంలో...

మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని విఠలాపురం, మాధవరం, శివరామపురం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో విగ్రహాల నిమజ్జనం సందర్భంగా యువకులు రంగులు చల్లుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నిశాంకం హనుమంతరావు, పోశం శ్రీకాంత్‌రెడ్డి, విష్ణు, వలి, గంగిరెడ్డిపాలెం యలమందారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కరిముల్లా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఇండ్లచెరువులో నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య


మార్కాపురం జవహర్ నగర్‌లో గణపతికి పూజలు చేస్తున్న మహిళలు


పొదిలి విశ్వనాథపురంలో నిమజ్జన కోలాహలం

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులో వెలసిన అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేసి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.


భక్తులకు దర్శనమిస్తున్న పోలేరమ్మ తల్లి

నూతన కార్యవర్గం ఎంపిక

ఒంగోలు సెంట్రల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఓ హోటల్లో నిర్వహించిన ఈ ఎన్నికలో నూతన అధ్యక్షునిగా సొల్లేటి వెంకట్, కార్యదర్శిగా బచ్చు సురేష్‌కుమార్, కోశాధికారిగా గ్రంధి పార్థసారథి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీతో క్లబ్ మాజీ గవర్నర్ విజయ్‌చంద్, క్లబ్‌లో నూతనంగా జాయిన్ అయిన సభ్యులతో మల్టిపుల్ సెక్రటరీ బాలస్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ మొదటి గవర్నర్ గోపీచంద్, రెండో గవర్నర్ హరిప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సురేష్, క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, పూర్వపు అధ్యక్షుడు పల్లపు సుబ్బయ్య, తమ్మినేని ఆంజనేయులు, జనార్దన్ పాల్గొన్నారు.